بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 31.03.2023 (Telugu)**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రచనల ఆధారంగా జుమా అధ్యాయపు ఆరంభ సూక్తుల విశ్లేషణ, వాగ్దత్త మసీహ్ కాలపు సంకేతముల ప్రస్తావన ప్రతి అహ్మదీని ప్రతి నష్టము నుండి రక్షించాలని, సంస్కరణ నోచుకోని వారిని గుణపాఠము గా అంతము చేయాలని పవిత్ర రమజాన్‌లో ప్రత్యేక దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 31.03.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ۔ اِیَّاکَ نَعۡبُدُ وَاِیَّاکَ
نَسۡتَعِیۡنُ۔ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ۔ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَلَا الضَّآلِّیۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ప్రస్తుతం మనము రమజాన్ నెలను గడుపుతున్నాము. ఈ నెలలో ఒక ఆధ్యాత్మిక వాతావరణము ఏర్పడుతుంది. ఉపవాసములతో పాటు ప్రార్థనల వైపు అధిక శ్రద్ధ కలుగుతుంది. పవిత్ర ఖుర్‌ఆన్ చదువుట, వినుటకు శ్రద్ధ ఏర్పడుతుంది. ఉపవాసములతో నిజమైన లబ్ది పొందాలంటే పవిత్ర ఖుర్‌ఆన్ చదువుట వైపు ఎక్కువ శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. రమజాన్‌కు పవిత్ర ఖుర్‌ఆన్‌తో విడదయలేని బంధమున్నది. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. شَھۡرُ رَمَضَانَ الَّذِیۡۤ اُنۡزِلَ فِیۡہِ الۡقُرۡاٰنُ ھُدًی لِّلنَّاسِ అనగా రమజాన్ మాసములో పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించెను. ఆ పవిత్ర ఖుర్‌ఆన్ సర్వ మానవుల మార్గదర్శనము కొరకు పంపబడెను.

కొన్ని నమ్మకమైన కథనముల ప్రకారము 24 రమజాన్ తేదీన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మొదటి దైవవాణి అందినది. ప్రతి రమజాన్‌లో జిబ్రాయీల్ అలైహిస్సలాం వారితో కలిసి పవిత్ర ఖుర్‌ఆన్‌ను పూర్తిగా చదివేవారు. చివరి రమజాన్‌లో రెండు సార్లు చదివినారు. కావున మనము కూడ ఈ నెలలో ప్రత్యేకంగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుట, దాని విశ్లేషణను చదువుట, వినుట కొరకు ప్రత్యేక దృష్టి సారించవలెను. ఎమ్.టి.ఏ.లో కూడ పవిత్ర ఖుర్‌ఆన్ దర్స్ ప్రసారమగుతుంది. దానిని కూడ వినవలెను. పవిత్ర ఖుర్‌ఆన్‌తో పాటు దాని అనువాదము, విశ్లేషణ చదివినప్పుడే అందులో ప్రస్తావించబడిన ఆదేశముల ప్రాముఖ్యతను మనము అర్థము చేసుకోగలము. వాటిని తమ జీవితముల భాగముగా చేసుకోగలము. తమ జీవితమును పవిత్ర ఖుర్‌ఆన్ బోధనకు అనుగుణంగా మార్చుకోగలము. తద్వారా అల్లాహ్ తఆలా శుభములను అకర్షించువారమగుదుము. మనము రమజాన్ శుభమును సరియైన రీతిలో పొందగోరినచో మనము పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము, దాని గురించి గ్రహించవలసిన అవసరమున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనములను పదే పదే చదవవలసిన అసవరమున్నది. తద్వారా మనకు పవిత్ర ఖుర్‌ఆన్ బోధన పట్ల సరియైన అవగాహన కలుగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఆదేశములు రెండు రకాలు.

కొన్ని శాశ్వతంగా సదా కొరకు ఉండును. మరికొన్ని తాత్కాలిక అవసరాల కొరకు ఉంటాయి. వాస్తవానికి అవి కూడ శాశ్వత స్థాయి కలిగి ఉంటాయి. ఉదా॥ ప్రయాణములో నమాజ్ లేదా ఉపవాసము గురించి ఆదేశములు గలవు. కాని ఇంట్లో ఉన్నప్పుడు భిన్నమైన ఆదేశములు గలవు. ప్రయాణములో నమాజ్‌లను కలిపి చదవే లేదా తక్కువ చదివే అనుమతి గలదు. కాని ఇంట్లో ఉన్నప్పుడు పూర్తిగా చదివే ఆదేశములు గలవు. వారిట్లనిరి. తౌరాత్, ఇంజీల్ ఆదేశములు తాత్కాలిక అవసరాల కొరకు ఉండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందించిన గ్రంథము శాశ్వత శాసనముతో కూడినది. ఇందులో బోధించినది సంపూర్ణము, పరిపూర్ణమైనది. పవిత్ర ఖుర్ఆన్ శాశ్వత చట్టము. పవిత్ర ఖుర్ఆన్ రాకున్నను తౌరాత్, ఇంజీల్ రద్దు అయ్యేవే. ఎందుకనగా అవి, ఎల్లప్పటి కొరకు, శాశ్వత శాసనము కాదు. కాని పవిత్ర ఖుర్ఆన్ బోధన సంపూర్ణము, ఆదేశములు, మార్గదర్శకాలు ప్రతి కాలము కొరకు గలవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అవతరణ ఉద్దేశము, పవిత్ర ఖుర్ఆన్ సంపూర్ణ శాసనమని తెలుపుతు ఇట్లనిరి. నా అవతరణ ముఖ్య ఉద్దేశము కేవలం ఇస్లాం నవీకరణ, సహాయమే. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా శాసనము, ప్రవక్తుత్వము పూర్తి అయినది. ఇక ముందు ఎలాంటి శాసనము వచ్చే అవకాశము లేదు. పవిత్ర ఖుర్ఆన్ సర్వోత్తమ గ్రంథము. ఇందులో ఎలాంటి మార్పు, చేర్పులకు అవకాశము లేదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభములు, అనుగ్రహములు, పవిత్ర ఖుర్ఆన్ బోధన, మార్గదర్శకాల ప్రభావాలు అంతము కావు. అవి ప్రతి కాలము కొరకు తాజాగా ఉన్నాయి. ఈ శుభములు, అనుగ్రహముల నిరూపనకే అల్లాహ్ తఆలా నన్ను పంపెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలాతో ఆదేశము పొంది అందరిని ఉద్దేశించి ఇట్లు ప్రకటించిరి. قُلْ يَاأَيُّهَا النَّاسُ إِنِّي رَسُولُ اللهِ إِلَيْكُمْ جَمِيعًا (అల్ ఆరాఫ్:159) అనగా నువ్వు ఇట్లు ప్రకటించుము. ఓ మానవులారా! నిశ్చయముగా నేను మీ అందరి కొరకు ప్రవక్తగా అవతరించాను. కావున కాలానుగుణంగా అవతరించిన బోధనలన్నిటిని సమకూర్చుట, ఆకాశము నుండి వివిధ సందేశహరుల ద్వారా ప్రపంచ వాసులకు అందించబడిన సత్యములన్నిటిని తమలో చేర్చుట పవిత్ర ఖుర్ఆన్ కర్తవ్యము. పవిత్ర ఖుర్ఆన్ ఒక ప్రత్యేక జాతి, దేశము కొరకు కాక సకల మానవులకు ఉద్దేశించినది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలా ఆదేశముతో నిశ్చయముగా నేను మీ అందరి కొరకు ప్రవక్తగా అవతరించానని ప్రకటించుట కూడ పవిత్ర ఖుర్ఆన్ మొత్తం ప్రపంచమునకు సన్మార్గమనేందుకు ఒక సాక్ష్యము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ వివేకము, శాశ్వత శాసనము, సర్వ బోధనల నిధి. ఇలా పవిత్ర ఖుర్ఆన్ మొదటి మహిమ సర్వోత్తమ స్థాయి బోధన. రెండవ మహిమ దీని అద్భుత భవిష్యవాణీలు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలోని జీవితము మొత్తం భవిష్యవాణీలతో నిండి ఉన్నది. ఇలాగే 13 వందల సంవత్సరముల తర్వాత ఏర్పడే జాతి, అప్పటి గుర్తులు, సంకేతముల భవిష్యవాణీలు ఎంతో గొప్పవి, నిరుపమాణమైనవి. అనగా మసీహ్ మౌవూద్ కాలపు భవిష్యవాణీలు ఇప్పటి వరకు ఎంతో గొప్పగా పూర్తి అవుతున్నవి. ప్రపంచములోని ఏ గ్రంథము ఈ భవిష్యవాణీలతో పోటీ పడలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. తెలివి, ఆలోచన,

విశ్వాసముతో నడుచుకోవాలని పవిత్ర ఖుర్‌ఆన్‌లో పదే పదే ఆదేశము గలదు. పవిత్ర ఖుర్‌ఆన్, ఇతర గ్రంథములలో ఇదే వ్యత్యాసమున్నది. మరే గ్రంథము తన బోధనను తెలివి, ఆలోచన, స్వతంత్రత ముందు పెట్టుకు సాహసించలేదు. పవిత్ర ఖుర్‌ఆన్ ఒక సురక్షితమైన గ్రంథము. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. నిశ్చయముగా ఇదొక గౌరవనీయ గ్రంథము, ఇది కేవలం కాగితములకు మాత్రమే పరిమితం కాదు. ఇదొక దాగి వున్న గ్రంథము అనగా సహజ గ్రంథము. అంతమై పోవుటకు దీని బోధన కథలు మాత్రమే కాదు. దీనిని అర్థము చేసుకొని, ఆచరించువారు అల్లాహ్ తఆలా శుభములను పొందెదరు. దాని ప్రభావములు, దాని లోతు (జ్ఞానము) పవిత్ర ప్రజలకు మాత్రమే లభించును. అందుకు పవిత్ర ప్రజల సత్సంగము చాలా అవసరం. ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రమే అల్లాహ్ తఆలాతో పొంది తెలిపిన జ్ఞానమును మనము చూడవలెను, గ్రహించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ పేరు ‘జిక్ర్’ అని పెట్టబడెను. ఎందుకనగా మానవుని లోపల వివిధ శక్తుల రూపంలో పెట్టబడిన మానవుని లోపలి శాసనమును అది గుర్తు చేయిస్తుంది. మెత్తదనము, త్యాగము, సాహసము, దౌర్జన్యము, కోపము, సరిపెట్టుకొనుట మొదలగు అంతర సహజమును పవిత్ర ఖుర్‌ఆన్ అతనికి గుర్తు చేయిస్తుంది. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. పవిత్ర ఖుర్‌ఆన్‌ను గ్రహించండి, ఆలోచించండి, దానిని ఆచరించుట వలన మానవుని సహజ ఉత్తమ ప్రమాణమునకు చేర్చును. ఇదే దృష్టితో మనము పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదవవలెను, అర్థము చేసుకోవలెను. ప్రస్తుతం స్వతంత్రత పేరున పిల్లలు, పెద్దల ఆలోచనలు కలుషితం చేస్తున్నారు, దీని నుండి మనము దూరముండగలము. మనము జమాఅత్ సాహిత్యము, పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణలను చదివినచో తల్లిదండ్రులు పిల్లల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలరు. ప్రజలు పవిత్ర ఖుర్‌ఆన్ చదువుదురు కాని వారి నోటి క్రిందికి పవిత్ర ఖుర్‌ఆన్ దిగదని ప్రవచించిన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలము ఇప్పుడు వచ్చినది. చాలా మంది ఖారీలున్నారు, పఠించేవారు అనేక మంది ఉన్నారు, కాని ఆచరణ లేదని మనము చూస్తూనే ఉన్నాము. ముస్లిములు తెలివినుపయోగింతురు గాక! అల్లాహ్ తఆలా పంపిన వ్యక్తి వైపు దృష్టి సారింతురు గాక! అతని మాట విందురు గాక! తమ అంతరమును తిలకింతురు గాక! కాలపు అవసరాన్ని చూడండి, ముస్లిముల సామాన్య స్థితులను చూడండి, బాహ్య ఫత్వాలు (తీర్పుల)ను పట్టుకొని ఇస్లాంను అపనిందకు గురి చేయుటకు ప్రయత్నించకండి. ఏది ఏమైనప్పటికి అహ్మదీయులమైన మనము ఎల్లప్పుడు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. మనము ఎంత వరకు పవిత్ర ఖుర్‌ఆన్‌ను అర్థము చేసుకొని దానిని ఆచరించుటకు ప్రయత్నిస్తున్నాము లేదా ఆచరిస్తున్నాము. ఈ రోజులలో సోషల్ మీడియాలో వస్తున్నటువంటి కొన్ని చిన్న చిన్న ప్రసారాలు లేదా క్లిప్స్‌ను చూసి ప్రజలకు ఇస్లాం ప్రాథమిక విద్య, చరిత్ర గురించి ఏమాత్రం అవగాహన లేదని తెలుస్తుంది. మౌల్వీలు చెప్పగానే ప్రవక్తుత్వ అవమానము లేదా పవిత్ర ఖుర్‌ఆన్ లేదా అనుచరుల పేరున అహ్మదియ్య జమాఅత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయుటకు, నష్టము కలిగించుటకు ప్రజలు ప్రయత్నిస్తారు. బంగ్లాదేశ్ నుండి ఒకరు నాకిట్లు వ్రాశారు. సమూహము వచ్చి, వారు దాడి చేసినప్పుడు ఒక అబ్బాయి రాయి తీసుకొని విసురుతుండెను. ఇది పవిత్ర ఖుర్‌ఆన్‌లో వ్రాసి ఉందా? ఇది ఇస్లాం బోధనా? మేము కలిమా చదువుతాము

అని మన ఒక అహ్మదీ ప్రశ్నించెను. అప్పుడతడు వెంటనే రాయి క్రింద పడేసెను. ఇటువంటి ప్రజలు మౌల్వీలు రెచ్చగొట్టినప్పుడు ముందుకొస్తారు. ఈ దుష్టుల దుష్టత్వము నుండి అల్లాహ్ తఆలా మనందరిని రక్షించుగాక! ఈ రమజాన్‌లో కూడ, తర్వాత కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌ను అర్థము చేసుకొనుటకు, నేర్చుకొనుటకు, ఆచరించుటకు మనందరిని అనుగ్రహించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. రమజాన్‌లో దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధ చూపండి. అల్లాహ్ తఆలా ప్రతి చోట ప్రతి అహ్మదీని ప్రతి నష్టము నుండి రక్షించుగాక! అల్లాహ్ తఆలా దృష్టిలో సంస్కరణకు నోచుకోని వారికి అల్లాహ్ తఆలా గుణపాఠము నేర్పుగాక! తద్వారా ఇతరులు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించువారగుదురు. ప్రపంచము కొరకు కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా ప్రపంచమును విపత్తు నుండి రక్షించుగాక! (ఆమీన్)

ఖుత్బా చివరలో మౌలానా మునవ్వర్ అహ్మద్ ఖుర్షీద్ ముబల్లిఘె సిల్సిల గారు, ఇఖ్బాల్ అహ్మద్ మునీర్ మురబ్బి సిల్సిల పాకిస్తాన్ మరణ వార్తను తెలిపి వారి సద్గుణములు, జమాఅత్ సేవలను ప్రస్తావించిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. మూడవ ప్రస్తావన కీ॥ శే॥ మియాఁ అబ్దుల్ అజీమ్ దర్వేష్ ఖాదియాన్ గారి భార్య సయ్యదహ్ నుస్రత్ జహాఁ బేగం గారిది. వీరు దర్వేషీ కాలములో ఒడిశా నుండి వివాహము చేసుకొని వచ్చిన మొదటి మహిళ. మృతురాలు దర్వేషీ కాలమును ఓర్పు, కృతజ్ఞతతో గడిపినారు. నమాజులు, ఉపవాసములకు కట్టుబడి ఉండే, చాలా దుఆలు చేసే, వినమ్రురాలైన మహిళ. క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్‌ఆన్ పఠించేవారు, పవిత్ర ఖుర్‌ఆన్ ఇతరులకు బోధించేవారు, అనేక పిల్లలకు, మహిళలకు పవిత్ర ఖుర్‌ఆన్ చదవడం నేర్పించేవారు. ప్రజా సేవ భావము అధికంగా కలిగి వుండేవారు. ఖాదియాన్‌లో మృత స్త్రీలను సమాధి చేయు సమయములో చాలా సేవలు అందించేవారు. వర్తమాన ఖలీఫాతో ప్రత్యేక అనుబంధముండెను. వారికి స్మారకంగా నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈమె ఖుర్షీద్ అహ్మద్ అన్వర్ మారు తల్లి, అహ్మదియ్య చరిత్ర కారులు కీ॥ శే॥ దోస్త్ ముహమ్మద్ షాహిద్ గారి చాచి (చిన్నమ్మ.) అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించుగాక! స్థాయి అంతస్తులను పెంచుగాక! నమాజ్ తర్వాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔
عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ
لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*